
మణుగూరు టౌన్: బీటీపీఎస్ కార్మికులతో రేగా కాంతారావు


సారపాక: ఇరవెండిలో ఇంటింటి ప్రచారం

# ఇంటింటికీ 'కారు'..!

మణుగూరు టౌన్, నవంబర్ 26: ఔను..! ఇంటింటికీ 'కారు' చేరుతున్నది. ఆ 'కారు'లోకి చేరేందుకు అనేకమంది క్యూ కడుతున్నారు..!! పోలింగ్ ముంగిట పినపాక నియోజకవర్గంలో కనిపిస్తున్న పరిస్థితి ఇది. నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటన నడిపించిన ఎమ్మెల్యే రేగా కాంతారావును మరోసారి గెలిపించాలని కోరుతూ బీఆర్ఎస్ నాయకులు-ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు ఇంటింటికీ వెళ్తున్నారు. 'కారు' గుర్తు ముద్రించిన కరపత్రాలను, పార్టీ మ్యానిఫెస్టోను ఓటర్లకు అందిస్తున్నారు. రేగా కాంతారావును గెలిపిస్తే జరిగే అభివృద్ధిని, అందే సంక్షేమ పథకాలను వివరిస్తున్నారు. ఆయనను భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థిస్తున్నారు. మున్సిపాలిటీ పరిధిలోని కమలాపురం గ్రామంలో ఆదివారం విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గురిజాల గోపి, వావిలాల నర్సయ్య, మునిగెల లక్ష్మయ్య పాల్గొన్నారు. ఉడతానేనిగుంపు గ్రామంలో పార్టీ నాయకులు వట్టం రాంబాబు ప్రచారం చేశారు. పట్టణంలోని భగత్‌సింగ్ నగర్, కాళీమాత టెంపుల్ ఏరియా, గాంధీ నగర్‌లో యూసఫ్ షరీఫ్ ఆధ్వర్యంలో కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు.


మణుగూరు టౌన్: రేగా కాంతారావును సన్మానిస్తున్న కార్మికులు

### బీఆర్ఎస్‌లో చేరిక

మణుగూరు టౌన్, నవంబర్ 26: యాదవ సంఘం నాయకుడు నోముల రవి ఆధ్వర్యంలో సభ్యులు కొందరు ఆదివారం సీపీఐ నుంచి బీఆర్ఎస్‌లోకి చేరారు. వారికి బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ముత్యం బాబు గులాబీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.

### కేసీఆర్ ప్రభుత్వంలోనే సంక్షేమ ఫలాలు

మణుగూరు టౌన్, నవంబర్ 26: సీఎం కేసీఆర్ ప్రభుత్వంలోనే ప్రజలందరికీ సంక్షేమ ఫలాలు అందుతున్నాయని అభ్యర్థి రేగా కాంతారావు అన్నారు. ఆయన ఆదివారం భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్(బీటీపీఎస్)లో కార్మికులను కలుసుకున్నారు. కార్మిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఆయనకు బీటీపీఎస్ డ్రైవర్స్, లారీ ఓనర్స్, కోల్ ట్రాన్స్‌పోర్ట్, గుమాస్తాల సంఘం, బొగ్గు ముఠాల యూనియన్ నాయకులు సంపూర్ణ మద్దతు తెలుపుతూ, శాలువాలు కప్పి సన్మానించారు.

### రేగా కాంతారావుకు ఉద్యమకారుల మద్దతు

మణుగూరు టౌన్, నవంబర్ 26: పినపాక నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన రేగా కాంతారావుకే తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని ఉద్యమకారుల రాష్ట్ర జేఏసీ చైర్మన్ నల్లా రాధాకృష్ణ అన్నారు. ఆయన ఆదివారం మణుగూరులో విలేకరులతో మాట్లాడారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వంలోఅన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందాయన్నారు. నాయకులు డాక్టర్ పప్పుల సుధాకర్, వి.శ్రీను, బాబూరావు, ప్రణయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### విస్తృత ప్రచారం

ఆళ్ళపల్లి, నవంబర్ 26: మండలంలోని రాఘవాపురం పంచాయతీ సీతానగరం, బండారుగూడెం, కర్నెగూడెం, చంద్రాపురం గ్రామాల్లో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు ఆదివారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. కొండ్రు మంజుభార్గవి, రామయ్య, వెంకటేశ్వర్లు, శంకర్‌బాబు, నరసింహారావు, వెంకటనారాయణ, ప్రేమకళ, నిర్మల, నర్సింహారావు, నరసింహారావు, బాబా, రాంబాబు, హఫీజ్, వెంకటేష్, సతీష్, ఆదాయం, ఆరిఫ్, కిషోర్‌బాబు, భద్రం, ప్రసాద్, రవి కుమార్, ఖయ్యూం, ప్రవీణ్, నరేష్, సమ్మయ్య, సాంబయ్య, సుధాకర్, బాబు, సాయన్న, రవి, సత్యం తదితరులు పాల్గొన్నారు.

బూర్గంపహాడ్, నవంబర్ 26: రేగా కాంతారావును గెలిపించాలని కోరుతూ బూర్గంపహాడ్ గౌతమీపురంలో జడ్పీటీసీ సభ్యురాలు కామిరెడ్డి శ్రీలత ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించారు.

గుండాల, నవంబర్ 26: మండలంలోని కన్నాయిగూడెం, లక్ష్మీపురం గ్రామాల్లో సయ్యద్ అజ్జు ఆధ్వర్యంలో నాయకులు ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గంగద రి ప్రమోద్, సనప రవి, గిరిబాబు, దుగ్గి జగన్, బొబ్బిలి తిరుపతి, ఈసం ప్రవీణ్, నిమ్మల దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

పినపాక, నవంబర్ 26: రేగా కాంతారావు గెలుపును కాంక్షిస్తూ మండలంలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు-నాయకులు ఆదివారం విస్తృత ప్రచారం నిర్వహించారు. పానుగోటి భద్రయ్య, చింతపంటి సత్యం, కామేశ్వరరావు, సురేష్, బుచ్చిబాబు, వెంకటనారాయణ, లక్ష్మణ్, వెంకన్న పాల్గొన్నారు.

సారపాక, నవంబర్ 26: మండలంలోని ఇరవెండిలో పార్టీ నాయకులు-ప్రజాప్రతినిధులు ఆదివారం విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వల్లూరిపల్లి వంశీకృష్ణ, కొర్సా లక్ష్మి, తాళ్లూరు రాధాకృష్ణ, బత్తుల సర్వేశ్వరరావు, మాడపాటి ప్రకాష్, మహంకాళి రామారావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### రేగాతోనే ఏజెన్సీ అభివృద్ధి

సారపాక, నవంబర్ 26: ఏజెన్సీ నియోజకవర్గమైన పినపాకలో రేగా కాంతారావుతోనే అభివృద్ధి జరిగిందని బీఆర్ఎస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి మోరెం భాస్కర్‌రావు అన్నారు. ఆయన ఆదివారం పార్టీ పట్టణ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఆయనను మరోసారి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నాయకులు-ఉద్యమకారులు టి.రాజశేఖర్, గోపిరెడ్డి రమణారెడ్డి, పొడియం నరేందర్, బండి రాజుగౌడ్, రామన్, కొనకంచి శ్రీనివాసరావు, వలదాసు సాలయ్య పాల్గొన్నారు.


మణుగూరు టౌన్: ఉడతానేనిగుంపు గ్రామంలో ప్రచారం


పినపాక: జానంపేటలో ప్రచారం


పినపాక: నాయకులు, ప్రజాప్రతినిధుల ప్రచారం


మణుగూరు టౌన్: కమలాపురం గ్రామంలో ప్రచారం


గుండాల: కన్నాయిగూడెం గ్రామంలో ప్రచారం


ఆళ్ళపల్లి: రాఘవాపురంలో ప్రచారం


బూర్గంపహాడ్: మేనిఫెస్టో కరపత్రాలు పంచుతున్న నాయకులు

## రూ.4 లక్షలు పట్టివేత

ఆళ్ళపల్లి, నవంబర్ 26: మండలంలోని ఆళ్ళపల్లి-తిర్లాపురం వద్ద ఆళ్ళపల్లి గ్రామస్తుడి కారును ఎస్సై రతీష్ ఆదివారం తనిఖీ చేశారు. ఆ కారు నుంచి రూ.4లక్షలను గుండాల, ఆళ్ళపల్లి ఎన్నికల ఫ్లైయింగ్ స్క్వాడ్ టీం ఇన్‌చార్జ్ గణేష్ నాయక్ స్వాధీన పర్చుకున్నారు. ఆధారాలు లేకపోవడంతో పంచనామా చేసి ఆ నగదును ఎస్సై రతీష్‌కు అప్పగించారు.

## దుప్పట్లు, దుస్తుల పంపిణీ

లక్ష్మీదేవిపల్లి, నవంబర్ 26 : మండలంలోని క్రాంతినగర్ కాలనీలో హ్యాపీ టూ హెల్ప్ యూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం దుప్పట్లు, దుస్తులు పంపిణీ చేశారు. గత కొన్ని సంవత్సరాల క్రితం వేరే రాష్ట్రం నుంచి వలస వచ్చి అడవిలో నివసిస్తున్న కుటుంబాలు చలి తీవ్రత పెరగడంతో తట్టుకోలేక ఇబ్బందులు పడుతున్నారని తెలుసున్న ఫౌండేషన్ సభ్యులు దాతల సాయంతో దుప్పట్లు, దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సభ్యులు శ్రీకాంత్, చరణ్, వినయ్, లేంటిల్, రామకృష్ణ పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య మహాసభ కమిటీ ఎన్నిక

జూలూరుపాడు, నవంబర్ 26 : మండల ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షుడిగా కాకర్ల గ్రామానికి చెందిన ఉడతా వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల కేంద్రంలోని ఆర్యవైశ్య కళ్యాణమండపంలో ఆదివారం జరిగిన సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా బండారు వెంకటేశ్వర్లు, కోశాధికారిగా తొండెపు పార్థసారథి, ఉపాధ్యక్షులుగా పెండేల నగేశ్, కేశ శేఖర్, కొదుమూరి సతీశ్, సహాయ కార్యదర్శులుగా ఉడతా వినయ్, నంగునూరి సాయి కార్యవర్గ సభ్యులుగా వందనపు సుబ్బు, ఉడతా వేణుగోపాలరావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య సహాసభ కార్యవర్గ సభ్యుడు పెండ్యాల విజయభాస్కర్, నాయకులు పెండ్యాల ప్రసాదరావు, తొండెపు సుబ్బారావు, కొదుమూరి భానుప్రకాశ్, వందనపు సత్యనారాయణ, మహంకాళి గోపాలకృష్ణ పాల్గొన్నారు.

## న్యాయవాది రాజమల్లుకు సన్మానం

కొత్తగూడెం టౌన్, నవంబర్ 26 : భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఆదివారం మెగా సిటీ, నవకళా వేదిక మదర్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఉమ్మడి తెలుగు రాష్ట్రాల న్యాయవాదులకు రవీంద్రభారతి కళా వేదికలో హైకోర్టు న్యాయమూర్తి సూరిపల్లి నంద చేతుల మీదుగా అవార్డుల ప్రదానోత్సవాన్ని ఆదివారం నిర్వహించారు. 'న్యాయ శ్రీ అవార్డులు 2023' పేరుతో జరిగిన ఈ కార్యక్రమంలో కొత్తగూడెం న్యాయవాది మెండు రాజమల్లు అవార్డు అందుకున్నారు. కార్యక్రమంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మనుమడు భీమ్‌రావు యశ్వంత్ అంబేద్కర్, డీఎల్ పాండే, రాపోలు భ్కార్, జల్లా మధుసూదన్, నిర్వాహకులు అంకెనపల్లి మల్లికార్జున్‌రావు, రాఘవ, సాయినాథ్, సాయికుమార్ పాల్గొన్నారు.